# భవన నిర్మాణ హెల్పర్స్ బోర్డు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలి

**- జీవో, నెంబర్ 12 సవరించి ,కార్మికులకు హెల్పర్స్ బోర్డు నుండి సంక్షేమ పథకాలు అందించాలి**

**- 60 సంవత్సరాల పైబడిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలి,**

**-ఏఐటీయూసీ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్**

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం కలెక్టర్ ఏవో చంద్రశేఖర్‌కు వినతిపత్రం,**



**నిజాయితీ, నాగర్‌కర్నూల్ :**తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి 10 లక్షలు సహజ మరణానికి రెండు లక్షలు పెంచుతూ శాశ్వత పాక్షిక అంగవైకల్యం ఉన్నవారికి ఈ నాలుగు స్కీములను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 12 జులై తేదీ 22 27 నెల 2025న విడుదల చేసింది జీవో విడుదల చేసిన రెండు నెలలకే ప్రవేట్ భీమ కంపెనీలైన యాక్సిడెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి 250 కోట్లు ఇన్సూరెన్స్ కంపెనీకి 94 కోట్లు ట్రియిల్ గిర్ల అనే బ్రోకర్ సంస్థ ద్వారా 356 కోట్లు ప్రైవేట్ భీమ కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారు 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వడం దుర్మార్గం, కార్మికులకు అవసరం లేని సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులు చేస్తూ బోర్డు నిధులు చేస్తున్నారు, తక్షణమే సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేసి కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి, 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం హెల్పర్స్ బోర్డు అడ్వాంటేజర్ కమిటీ నియమించి వారి నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులు ఖర్చు చేయాలి, కానీ హెల్పర్స్ బోర్డు కమిటీ నిర్ణయించకుండా నియమించకుండా ప్రభుత్వం కార్మిక శాఖ అధికారులు కమిషన్లు కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములు అప్పగించి కార్మికుల నోట్లో మట్టి గొట్టాలని చూస్తున్నారు, రాష్ట్రవ్యాప్తంగా 2009 నుండి 2025 వరకు బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులు 28 లక్షల మంది ఉండగా 15 లక్షల మందిని మాత్రమే రెన్యువల్ చేసి ఒక్కొక్క కార్మికుడికి ప్రీమియం రెండువేల 39 రూపాయల చొప్పున 15 లక్షల మంది కార్మికులకు 346.36 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పగినంగా కట్టబెట్టారు, 13 లక్షలకు పైగా కార్మికుల కార్డులు రెన్యువల్ చేయకుండా వారికి అన్యాయం చేస్తున్నారు,డిమాండ్స్,

1,జీవో నెంబర్ 12 ను సవరించి హెల్పర్స్ బోర్డు ద్వారానే కార్మికులకు ప్రభుత్వమే సంక్షేమ పథకాలు అందించాలి,

2, సి,ఎస్,సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలి, కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలి,

3, సహజ మరణానికి నష్టపరిహారం రూ,, రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచాలి,

4, అక్రమంగా వెల్ఫేర్ బోర్డు నిధులు రూ,346 కోట్లు ప్రవేట్ భీమ కంపెనీలకు ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి,

5, వెల్ఫేర్ బోర్డ్ పెండింగ్ క్లెయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలి,

6, 60 సం, పైబడిన కార్మికులకు పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్షిప్లు , అడ్డాలలలో కార్మికులకు సౌకర్యాలు వసతులు కల్పించాలి,

7, వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలి,

8, వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని వెంటనే నియమించాలి,

9,2009 నుండి రెన్యువల్ కానీ 12 లక్షల పైగా ఉన్న లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే రెన్యువల్ చేయాలి,

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి అనుబంధం, జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు చిన్నపాగ శ్రీనివాసులు, దాంగట్ల వెంకటస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశముని ఆంజనేయులు, మేస్త్రీలు, కార్మికులు పెద్దాపూర్ చెన్నయ్య, రాజు రామచందర్, గొర్ల సత్యం, రాములు, విజయ్ తదితరులు పాల్గొన్నారు,

# రిజర్వేషన్‌లో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగింది



**నిజాయితి,నాగర్‌కర్నూల్ :** జిల్లాలో బీసీలపై జరుగుతున్న అన్యాయంపై బిసి జేఏసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మొత్తం 460 గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానాల్లో బీసీలకు కేవలం 61 (13.3%) మాత్రమే కేటాయించడంపై నాయకులు మండిపడ్డారు. జిఓ.46 ప్రకారం బీసీలకు 23% రిజర్వేషన్ ఇవ్వాల్సి ఉన్నా, జిల్లాలో కేవలం 13.3% మాత్రమే కల్పించారని ఆరోపించారు. ఎస్టి లకు 133 (29%), ఎస్సీ లకు 85 (18.5% కేటాయించడంతో మొత్తం రిజర్వేషన్లు 60% దాటాయని, ఇది సుప్రీంకోర్టు విధించిన 50% క్యాప్‌కు విరుద్ధమని బిసి జేఏసీ నాయకులు పేర్కొన్నారు.బీసీలు ఓటర్లలో 50–%56 ఉన్నా, సర్పంచ్ స్థానాల్లో 13 మాత్రమే రావడం తీవ్ర అన్యాయమన్నారు. అమ్రాబాద్ మండలంలోని ఐదు గ్రామాలను ఎస్టీ రిజర్వ్‌గా ప్రకటించినప్పటికీ, అక్కడ ఒక్క ఎస్టీ ఓటరు కూడా లేని కారణంగా ఎన్నికలు నిర్వహించే ఆస్కారం లేదన్నారు. వెంటనే ఈ కేటాయింపులను మార్చాలని బిసి %–% జేఏసీ డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఏవో చంద్రశేఖర్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్ యాదవ్ మ్యాకల, కుంభం మల్లేష్ . కాళ్ల నిరంజన్, అరవిందాచారి, చిక్కొండ్ర శ్రీశైలం, నారమోని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా సుబ్రహ్మణ్య స్వామికి అభిషేక పూజలు

**- నవగ్రహ సహిత లక్ష్మీ గణపతి హెూమాలు.**

**- ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త జి.వి. సుబ్బారావు భూదాన్**



**నిజాయితీ, నాగర్‌కర్నూల్:** మార్గశిర మాసంలో వచ్చే సుబ్రహ్మణ్యం షష్టినీ పురస్కరించుకొని మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా విశేష ద్రవ్యాలతో అభిషేక పూజలు ,నవగ్రహ సహిత లక్ష్మీ గణపతి హెూమాలు నిర్వహించారు. హెూమ కార్యక్రమంలో భూదానం సుబ్బారావు కుటుంబ సభ్యులు మురళీధర్ దంపతులతో ఆలయ ప్రధాన అర్చకులు నర్వ వెంకటేశ్వర శర్మ,అర్చక బృందం నర్వ శివప్రసాద్ శర్మ వేదమంత్రో చరణాల మధ్య హెూమాలు కాలసర్ప నివారణ హెూమం , లక్ష్మీ గణపతి, నవగ్రహ హెూమం,రుద్ర హెూమం, సుబ్రమణ్య హెూమం మాన్య సూక్త హెూమాలు నిర్వహించారు. మంగళవారం కావడంతో హనుమంతునికి అయ్యప్ప స్వాములు ఆంజనేయ సంజీవ హెూమం లు కార్తికేయ, దీపక్,పుల్లయ్య భక్తులు సింధూర ఆకు పూజలు సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూదాన సుబ్బారావు మాట్లాడుతూ బుధవారం నాడు ప్రత్యేకంగా శ్రీనగర్ కాలనీ నుండి దేవాలయం వరకు స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు ఉంటుందన్నారు. ఉదయం11గంటలకు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం ఉంటుందని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద పంపిణీ ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామన్ గౌడ్, జి.వి.రామక్రిష్ణ ,లలిత, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**నిజాయితి, తెల్కపల్లి :**ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి గోడలు కరిగిపోయి గుడిసె కూలిపోయి రోడ్డున పడ్డ బాధితునికి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మాదవరం హనుమంత్ రావ్ ఒక బస్తా బియ్యం, పదివేల నగదు తన వంతు సహాయంగా అందజేశారు. బాధితుడు కాకునూరి రాజు తెలుకపల్లి మండలం జమ్మిస్తాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతున్న కారణంగా నాగర్‌కర్నూల్ మాజీ శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సహాయక చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా హనుమంత్ రావ్ తెలిపారు. బాధితుడు కాకునూరి రాజు గుడిసె కూలిపోవడంతో అందులో ఉన్న నిత్యవసర సరకులు, బీరువా ఫ్యాను టీవీ వంట సామాగ్రి అన్ని ధ్వంసం అయిపోయి దిక్కు తోచని స్థితికి చేరినందున ప్రభుత్వపరంగా తగిన సహాయం అందించి తగిన విధంగా ఆదుకోవాలని మండల తహశీల్దారును హనుమంత్ రావ్ కోరారు. ఈ కార్యక్రమంలో జమిస్తాపూర్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు భగవంతురావు, విష్ణువర్ధన్ రెడ్డి, తెలకపల్లి మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత గ్రామంగా చేయాలి

**- గడ్డంపల్లి గ్రామంలో క్షయ నిర్ధారణ శిబిరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె .రవికుమార్**




**నిజాయితి, తెల్కపల్లి :** క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఒక్కరు తమ ప్రాంతాన్ని క్షయ రహిత గ్రామంగా చేయాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ గారు తెలిపారు. ప్రధానమంత్రి టీబి భారత్ అభియాన్ లో భాగంగా ఈరోజు తెలకపల్లి మండలంలోని గడ్డంపల్లి గ్రామములోని గడ్డంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆవరణలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ గారు మాట్లాడుతూ క్షయ వ్యాధి అనుమానితులందరినీ గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరానికి తరలించి ఎక్స్రే పరీక్షలు నిర్వహించడం ద్వారా ప్రాథమిక దశలోనే క్షయ వ్యాధినీ నిర్ధారించి వెంటనే సంపూర్ణ చికిత్స అందించడం ద్వారా క్షయ వ్యాధిని అంతం చేయగలమని తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వ్యాధిగ్రస్తులకు , వ్యాధి నుంచి తొందరగా కోలుకోవడానికి పోషకాహార కిట్ ను అందజేస్తున్నామని తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈరోజు శిబిరంలో 155 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివరాజ్, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ డాక్టర్ పవన్ కళ్యాణ్, ఎంపీహెచ్ఈఓ దేవేందర్, టిబి సూపర్వైజర్ శ్రీను, సూపర్వైజర్ అంజనమ్మ, ఎం ఎల్ హెచ్ పి వసంత, ఏఎన్ఎం పరిమళ, బాలమనే మ్మ, ఎక్సి రే టెక్నీషియన్ అమన్, సత్యనారాయణ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# గిరిజన తాండాలలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ



**నిజాయితి, బిజినేపల్లి :**బిజినపల్లి మండల పరిధిలోని చిన్న పీరు తండా, ఉడుగుల కుంట తాండలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న నాణ్యమైన ఇందిరమ్మ చీరలను మంగళవారం నాడు పంచాయతీ కార్యదర్శి చిన్నయ్య,వి.ఓ.ఏ.జంప్వాల్య గిరిజన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. స్థానిక శాసనసభ్యులు. కూచుకుళ్ళ డాక్టర్ రాజేష్ రెడ్డి చొరవతోనే గిరిజన తండాలోని మహిళా సంఘాల సభ్యులకు మరియు ఇంటింటిలో అర్హులైన మహిళలందరికీ నాణ్యమైన ఇందిరమ్మ చీరలను త్వరతగతిన పంపిణీ జరుగుతుందని మండల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజినపల్లి మండల నాయకులు మడావత్ గోవింద్, మాజీ సర్పంచ్ చందులాల్, మూడవత్ సాలెమ్మ , మునీందర్,రాంచందర్, కృష్ణ ప్రసాద్, శ్రీను, దీపక్, దుధ్యా, బాలు , సొమ్లు ,సేవియా మంగీలాల్ ప్రశాంత్ మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చాయ్ పే చర్చ నిజాయతి, దేవరకద్ర :

**- బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆధ్వర్యంలో**



**మహబూబ్ నగర్ జిలా:** దేవరకద్ర నియోజకవర్గం మదనాపూర్ మండల కేంద్రంలో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ జీవో 46 తీసుకొచ్చి రిజర్వేషన్లు తగ్గించి పాత రిజర్వేషన్ల తో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ముందుకు వెళ్ళేందుకు సిద్ధమౌతుందని, 42 శాతం చట్ట బద్దంగా రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో బీసీల వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, దయానంద్ ముదిరాజ్,బీసీ కుల సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ జి.రాములు యాదవ్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ గంగాధర్ ముదిరాజ్, విజయ్ కుమార్ రజక, రామకృష్ణ యాదవ్, శివ శంకర్ యాదవ్, సోమశేఖర్ ముదిరాజ్, వినోద్, బలేమియా,అభి,రవికుమార్, దాసరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ద్రోహం: జాజుల శ్రీనివాస్ గౌడ్

**నిజాయితి, హైదరాబాద్ :** బీసీలకు రావలసిన రిజర్వేషన్లను ప్రభుత్వం భారీగా కోత పెట్టి అన్యాయం చేసిందని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బీసీ సంఘాలతో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నవంబర్ 25ను బీసీలకు "చీకటి రోజు, విద్రోహ దినం"గా పేర్కొన్నారు.42 శాతం రిజర్వేషన్ల హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు కేవలం 18 శాతం మాత్రమే కేటాయించడం వల్ల బీసీలకు రావలసిన వందలాది సర్పంచ్ స్థానాలు జనరల్‌కు మళ్లిపోయాయని తెలిపారు. రాష్ట్రంలోని 12,760 గ్రామాల్లో 42 శాతం అమలు చేస్తే 5,300 స్థానాలు రావాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం 2,500 మాత్రమే రిజర్వ్ చేశారని విమర్శించారు. 2019తో పోలిస్తే 600 బీసీ సీట్లు తగ్గించారని చెప్పారు.30 మండలాల్లో ఒక్క గ్రామం కూడా బీసీ రిజర్వ్ చేయకపోవడం, అనేక మండలాల్లో ఒకటి రెండు మాత్రమే కేటాయించడం బీసీలను రాజకీయంగా అణగదొక్కడానికేనన్నారు. 46వ జీవోతో బీసీలను పూర్తిగా నెట్టేసిందన్నారుఎన్నికల షెడ్యూల్ విడుదలైనా బీసీ ఉద్యమం ఆగదని, ఈ నెల 30న చలో హైదరాబాద్, డిసెంబర్ 8%–%9న చలో ఢిల్లీ కార్యక్రమాలతో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్నట్టు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు.సమావేశంలో బీసీ జేఏసీ, కుల సంఘాల జేఏసీ, మహిళ, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నాసిరకం చెక్ డ్యాంల నిర్మాణంపై సమగ్ర విచారణ జరపాలి: కేంద్ర మంత్రి బండి సంజయ్

**నిజాయితి, కరీంనగర్ :**తెలంగాణలో చెక్ డ్యాంల నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని, అనేక చోట్ల చెక్ డ్యాంలు కూలిపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. కరీంనగర్%–%సిరిసిల్ల జిల్లాలలో నిర్మించిన చెక్ డ్యాంలు నాసిరకం పనుల కారణంగా వరుసగా ధ్వంసమవుతున్నాయని, తాజాగా జమ్మికుంట మండలం తనుగుల%–%గుంపుల చెక్ డ్యాం మరోసారి కూలిపోయిందని పేర్కొన్నారు. డిజైన్ లోపాలు, నాణ్యతా సమస్యల వల్ల ప్రజాధనం నీటిలో కలిసిపోయిందని విమర్శించారు. మానేరు నదిపై నిర్మించిన 57 చెక్ డ్యాంలకు 287 కోట్ల చెల్లింపులపై ప్రభుత్వం స్వయంగా విజిలెన్స్ విచారణకు ఆదేశించినప్పటికీ, ఆ విచారణ ఏ దశలో ఉందో స్పష్టత లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో కమీషన్ల కోసమే చెక్ డ్యాంల పర్యవేక్షణ నిర్లక్ష్యం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తూ పరిస్థితిని మరింత దయనీయంగా మార్చిందని ఆరోపించారు.చెక్కుచెదరని అవినీతి బయటపడేలా రాష్ట్ర వ్యాప్తంగా చెక్ డ్యాంల నిర్మాణాలు, నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రజాధనాన్ని వసూలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని బండి సంజయ్ లేఖలో కోరారు.

